
# ఛద్మవేషి

ఎం. రామకోటి




శ్రావ్యంగా మంగళవాద్యాలు వినవస్తున్నాయి. సానాయి సాగసులు తీరి, గమకాలుపోయి తీగలు సాగుతోంది. మృదంగం వుండుండి గుంభనంగా లయబద్ధంగా హుంకరిస్తోంది. దివిటీలు, గేస్ లైట్లూ బారులు తీరేయి. ధగధగలాడే బంగారు కొమ్ములతో, ఘల్లు ఘల్లుమంటూ కామధేనువులు మువ్వల రవంతో తరలిపోతున్నాయి. ఆ అడుగు జాడల్లో స్వరం తప్పకుండా, గుక్క పట్టి, వేదపనస వల్లిస్తూ బ్రహ్మచారులు కదలిపోతున్నారు. సంస్థానాలలో వకాల్తాలూ, వైద్యాలూ, వుద్యోగాలూ చేసి సేకరించిన దుశ్శాలువలు, పట్టు ధోవతులు ధరించి పురప్రముఖులు పోటీలు పడుతూ వెండి పల్లకిని మోసుకొస్తున్నారు. అందులో ముగ్గిన గుమ్మడిపండులా కూర్చున్నారు స్వామివారు. మేలిమితీగలలో బిగించిన సులోచనాల్లోంచి పురలక్ష్మిని తిలకిస్తున్నారు. నవరత్నాలు పొదిగిన పసిడి కిరీటంతో, భుజాల

జాద అని మోకాళ్ళవరకూ జారిన జలతారు మఖ్మల్ నీలాంబరంలో, రత్నమాలలతో, తారహారాలతో కూడ ముచ్చటగా వున్నారు. బ్రహ్మదిద్దిన వేదత్రయంలా నొసట విభూతి రేఖలు వెన్నెల బాటలై వెలిగి పోతున్నాయి. మహాదేవుడి మూడో కన్నులా మధ్యని కుంకుమ బొట్టు భగ్గున మండిపోతోంది. జీవించిన వుత్సవ విగ్రహంలా వున్నారు స్వామి. స్వర్గంలో చార్జి పుచ్చుకోడానికి వెళ్ళిన నహుష చక్రవర్తిలా వూరేగుతున్నారు ఆయన మూర్తీభవించిన అద్వైతం. ప్రముఖుల కోరిక కాదనలేక ప్రజలను పునీతం చెయ్యడానికి పట్నానికి వేంచేసిన మహానుభావులు. ఆయన పాదధూళి సోకి రాళ్ళూ రప్పలూ చలించి నవధాన్యాలు గుమ్మరిస్తాయి. ఆయన నిలచిన చోటు దేవళం. ఆయనబాట అమరావతికి రహదారి. యాదాలాపంగా షికారు కొచ్చిన దేవుడాయన.

మరునాడు ఊరవతల బహిరంగ స్థలంలో స్వామి ప్రసంగం. ఉపనిషత్సారం చవిచూపిస్తారు. అద్వైత వచనామృతం పచనించి వంచి పెడతారు. పట్టణం వుప్పెనలా వుబికి పోయింది. తండోప తండాలుగా తిరగబడి పోయింది. రంగులతో, రంగారు బంగారు రంగవల్లికలతో వేదిక మెరిసి పోతోంది. వేద పండితుల కలరవాలతో, కమనీయ గాత్రాలతో గింగురుమంటోంది.

"స్వామివారు విడిది నుండి బయల్దేరేరు ... వచ్చేస్తున్నారు ... దయచేసి నిశ్శబ్దంగా వుండమని ప్రార్థన. రేపు స్వామివారు తరలి వెళ్తారు ... యీనాడు ... యీ అమూల్య అవకాశం లభించినందుకు మన మెంతో అదృష్టవంతులం ... స్వామివారికి పాదపూజ విడిదిలో చేయవచ్చు. వెయ్యిన్నూటపదార్లు కట్నం ... స్వామివారిని భిక్షకి ఆహ్వానించ దల్చుకుంటే ... అధమం అయిదు వందలకి తక్కువ కాకుండా సమర్పించాలి. స్వామివారికి వ్యక్తిగతంగా వ్యవహరించడానికి సావకాశం వుండదు ... వివరాలకు కార్యాచరణ సమితి కార్యకర్తలను కలవండి" అంటూ ఒక కార్యకర్త మైకు పీక పిసికేస్తూ, భక్తులు నిర్వర్తించవలసిన విధులను పూస గుచ్చినట్టు సభికుల నుద్దేశించి చెప్పుకు పోతున్నాడు.

"చవకే"

"ఏట్రా"

"బిచ్చ... సోవులోరి బిచ్చ ఏడాదిగేసం"

"ఉష్" అన్నారెవరో తగుమనుషులు.

అంతటితో అభిప్రాయాలు మూగపోయేయి.

కారు ఆగింది. స్వామి దిగేరు.

"శ్రీమత్పరమహంస, పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ అభినవానంద సరస్వతీ స్వాములవారూ... స్వాములవారూ... బహుపరాక్, బహుపరాక్... నిశ్శబ్దం, నిశ్శబ్దం" అంటూ వెండిదుడ్డు తాడించి, ఉచ్చైశ్రవంలో జనబాహుళ్యాన్ని హెచ్చరించేడు స్వామివారి శిష్యపరమాణువొకడు.

పాదుకలు విడిచి ఎర్రతివాసీ మీద కాలుమోపి వేదికమీద నిలుచున్నారు స్వామి. చూపులో చురుకుదనం; ముఖవర్చస్సు సభికుల్ని ముగ్ధుల్ని చేసేయి. చిరునవ్వుతో పలకరించేరాయన. దిగ్భ్రాంతి చెందేరు. ప్రజలు చేతులెత్తి నమస్కరించేరు శిరఃకంపనంతో నే నమస్కారాల్ని స్వీకరించేరా పరివ్రాజకాచార్యులు. గత రోజు ఊరేగింపులో అలంకారాలకు స్వస్తి చెప్పేరు. కాషాయాంబరం, రుద్రాక్షలు, సులోచనాలు, నిరాడంబరంగా స్వామి కూర్చున్నారు. సభికులు స్థిరపడుతున్నారు. వేదఘోషతో సభ ప్రారంభమైంది. పురుషసూక్తం చదువుతున్నారు గ్రామ పురోహితులు. అవి శృతులు వినలేక చెవులు మూసుకున్నారు స్వామి "చాలు చాలు" అన్నట్టు చేతులూపి వారించేరు. అటువంటి శబ్ద వైపరీత్యాలు, తీవ్రస్వరాలు ఎప్పుడూ వినలేదులా వుంది మైకు, బెదురుగొడ్డులా తిరగబడింది, అల్లరిచేసింది. అయినా వారేమీ పట్టించుకోలేదు. స్వామివేపు తిరిగి చూడలేదు. సాంతం చదువుకుపోయేరు.

లాంఛన ప్రసంగాలు ముగిసేయి స్వామి వచనామృతంకోసం తహతహ లాడుతున్నారు సభికులు. ఆయన యే భాషలో ప్రసంగిస్తారో యెవరికీ తెలియదు. సంస్కృతపండితులూ, ఉభయభాషా ప్రవీణులూ, ఇంగ్లీషూ తెలుగూ అనర్గళంగా మాట్లాడగలిగే వక్తలూ యెవరి

---

● ఒకాయన అనర్గళంగా ఉపన్యాసమిస్తున్నాడు మరో పెద్ద మనిషికి.

"ఈ రోజుల్లో ఎక్కడ చూసినా-లంచగొండితనం, కరువులూ, అవినీతీ, అల్లర్లూ, లాకౌట్ లూ, నిరాహారదీక్షలూ... ఇంకా ఇంకా" తడుముకోసాగాడు.

ఓపిగ్గా వింటోన్న ఆ రెండో ఆసామీ అందించాడు—"అతి వాగుడూ...."

మట్టుకు వారు తమ తమ వాక్శుద్ధి ప్రదర్శించే అవకాశంకోసం వేదిక మీద వుబలాటపడుతున్నారు. కాషాయాంబరం భుజాల మీద చుట్టబెట్టుకుంటూ, సులోచనాలు సరి చేసుకున్నారు స్వామి. ఇసకవేస్తే రాలని సభలో సూదిజారితే కంగుమంటోంది. స్వామి మెడలో రుద్రాక్షల సందడి, దుశ్శాలువగరగరలు వినబడుతున్నాయి. గొంతు సవరించుకుని మైక్‌ని ముందుకు లాక్కున్నారు స్వామి.

"మీ అందరికీ నా ఆశీర్వచనం. సంసార తాపత్రయంలో మానసిక అశాంతులకులోనైన నరాల వత్తిడి తట్టుకోలేక సతమతమయ్యే జీవకోటికి తాపోపశమనం కలిగించడమే మతానికి ప్రయోజనం" అని తెలుగులో ప్రారంభించారు.

వేదికమీద వుగ్గబట్టి కూర్చున్న బహుభాషావేత్తలు హతాశులై మొహాలు వేలేసేరు. స్వామి తెలుగు పలుకులు సభికుల్ని మందమారుతంలా స్పృశించాయి. మోకాళ్ళ మీద కూర్చున్నవారు మఠాలు వేసుకుని స్థిమితపడ్డారు.
"స్వామి పూర్వాశ్రమంలో ఆంధ్రులు" అన్నారెవరో వేదికమీద భక్తులు, అభిమానం పట్టలేక.

గతాన్ని గుర్తు తెచ్చినందుకు ఎర్రగా చూసేరు స్వామి. మంటలో పడ్డ కాగితాల్లాగ చుట్టుకుపోయి సిగ్గుతో ముడుచుకుపోయేరా భక్తులు. వేదిక బిక్కచచ్చిపోయింది. మళ్ళీ సభికుల నుద్దేశించి ప్రారంభించేరాయన "మాది అద్వైత సాంప్రదాయం... చిత్తశాంతికీ, ఆనందానుభూతికి అదొక మార్గం, ఒక సోపానం... ఒక మెట్టు... ఆనందం కోసమే యీ ప్రయాసంతా... అదేనండీ బ్రహ్మానందం" అని యింతేనన్నట్టు పసిపాపలా బోసినవ్వు నవ్వేరు.

ఏదో అర్థమైపోయినట్టు ఒకరి మొహాలొకరు చూసుకున్నారు సభలో. ఊపిరి బిగపెట్టి స్వామివేపు తిరిగిపోయేరు.

"అంతేనండీ... మీ వూరికి పొలిమేర చూడండి ... సముద్రం ... అంటే ఏమిటి? అది అనంత జలరాశేనా?... అంతేనా?... కాదు.. అన్ని నదులూ కలిసే, అంతమయ్యే, లీనమయ్యే జలాశయం అది ... నిధి... పెన్నిధి... ఏదార్లు తొక్కినా ఏర్లన్నీ ఆఖరుకు అక్కడికి చేరవలసినవే... అంతేనండీ యీ మతాలన్నీ. చూడండి ఆ సముద్రం ఒడ్డునే ఒక కొండవుంది ... దానిమీద దేవుడున్నవాడు... పున్నమినాడు వెన్నెలలో మునిసిపోయే సముద్రుడు పాలకడలిలా పొంగిపోయి ... నురుగలు తేరి... తుంపరలతో అభిషేకిస్తున్నాడు" అని ఆగేరుస్వామి

ఏ కొండ? ఏ కొండ? అని కళ్ళ

తోనే ప్రశ్నించుకున్నారు సభికులు. అవి స్వామిని కూడా నిలదీసేయి.

'ఆఁ ఆఁ ... అదే ... సముద్రం నుండి ఓడలు వెళ్ళే వుప్పుటేరు ఒడ్డునే వుందే ... అదే... ఆ కొండే' అన్నారు స్వామి.

'ఓస్ అదేనా!' అనుకుని దిస్స బోయేరు సభికులు.

'వెంకట రమణమూర్తి కోవెల కొండ' అన్నాడొక సభికుడు.

'అదొక్కటే కాదు ... కన్నె మేరమ్మకొండ, దర్గాకొండ—అన్నీ కలిపి' అన్నారు స్వామి.

'అవి మూడూ మూడు కొండలు'

'ఆ మూడూ మొదట ఒకటే కొండ. చర్చి, దర్గ, కోవెల, ఆకొండ మీదే మూడుచోట్ల నిర్మించేరు మనుషులు. ఓడరేవుకి అడ్డుదారికి అడ్డుగా వుందని మనుషులే ఆ కొండని మూడుచోట్ల దొలిచి రహదార్లు వేసుకున్నారు'

'అవునవును'

'ఆ దారులన్నీ సముద్రానికే రహదారులు. కాని మూడు దేవాలయాలూ మూడు కొండలమీదకి చెల్లాచెదురై పోయేయి. ఈ కొండ మీద మనిషి ఆ కొండమీద వాడితో చేతులు కలపలేదు. అగాధమైన లోయలు మృత్యుద్వారాల్లాగ అగుపించి బెదిరిస్తాయి' అన్నారుస్వామి.

'అంటే?'

దేవుడు ఒక కొండను సృష్టించేడు. దాన్ని మనిషి మూడు ముక్కలు చేసేడు. తవ్వి రహదార్లు వెయ్యడానికి వచ్చిన మనిషినీ, చేతిలో గుణపం, గడ్డపారనీ చూసి కొలువున్న దేవుడు కంగారు పడ్డాడు. ఎందుకేనా మంచిదని మునుగేసుకుని పలాయనం చిత్తగించి వూళ్ళోకి పరుగులెత్తేడు ... వేషాలు మార్చుకుని మనుషుల్లో కలిసి పోయేడు' అని బంగారు తాపడం చేసిన పొడుంకాయ అరచేతిలో విదిలించి చిన్న నశ్యం పట్టు పట్టేరు స్వామి.

ఆయనతర్కం సభికుల్ని నిరుత్తరుల్ని చేసింది. అరచేయి దులుపుకుంటూ మునివేళ్ళతో సున్నితంగా ముక్కుతుడుచుకుని ప్రసంగం సాగించేరు.

'దేవుడు పరారైపోయాడు... దేవాలయాలు మిగిలేయి... ఇదండీ ప్రస్తుతం మతాలపరిస్థితి... దేశానికో గాలీ, నీరూ, పేరూ వున్నట్టే అభిమతంకూడా వుంటుంది. దాన్ని బట్టే దృక్పథాలు మారతూ వుంటాయి. ఎవరిది వారికి సహజంగా వుంటుంది. సహజమైన తోవలే ఒక దరికి చేరుస్తాయి... మనకి మన దారి సహజంగా, సుఖకరంగా వుంటుంది.'


'ఏది మనదారి!' సభలోంచి ప్రశ్న.

'వస్తున్నా... యీ దార్లన్నీ దేవుణ్ణి వెదికే వేనండీ...

ఆయన పరార్రై పోయేడని చెప్పేను జ్ఞాపకం వుందా!... కనపడకపోయినా, అసలు దేవుడనే వాడున్నాడా లేడా అన్న సందేహంలో పడ్డాను. అక్కడే నండీ యీ మతాలూ, వాదాలూ అంకురించేయి' స్వామి చిన్నగా నవ్వేరు.

ఆ సమ్మోహ మంత్రంతో సభ మూగపోయింది.

'ఈ సృష్టిని చూసి విస్తుపోయిన వాళ్ళున్నారు. నిశితంగా విమర్శించి పరిశీలించిన వారూ వున్నారు. విస్తుపోయి తన్మయత్వంలో కలవరించి గానంచేసేరు కవులు... అ పలవరింతలే ఋక్కులు... విమర్శతో పరిశీలించినవారు శాస్త్రజ్ఞులు.. వారి శాస్త్రీయ దృక్పథమే భౌతికవాదాలు కంటికి కనుపించే పంచభూతాల ప్రపంచమే ప్రమాణంగా తీసుకున్నారు. ఈ చరాచర ప్రపంచం పరమాణువుల స్థూల, సూక్ష్మ రూపాలని అని నిర్ణయించుకొన్నారు. ఆ పరమాణువుల సంయోగ వియోగముల వల్లనే యీ సృష్టి జరిగిందట. అన్నిటికీ మూల కారణం పరమాణువులేనట. ఇలా సంయోగ వియోగాలు చెందడం వస్తుధర్మంట... వాటి సహజ ధర్మం అవి నిర్వర్తిసున్నాయట. ఆదిలో యీ వాదాన్ని కణాదుడనే ఆయన లేవదీసేడు ఆరంభవాదం అంటారు. షడ్దర్శనాలలో దీనిని 'న్యాయ' వాదం అంటారు తరవాత తరంలో కపిలుడనే ఆయన యీ వాదాన్ని విమర్శించేడు. ఆయన ప్రకారం సృష్టి మూల కారణాలు రెండు ఉన్నాయి. అవి ప్రకృతి, పురుషుడు. ప్రకృతి నిత్యం మారిపోతూ వుంటుంది... పురుషుడు కలాటివి మార్పు లేనివాడట... మొత్తంమీద యీ యిరువురు శాస్త్రవేత్తలూ పరమాణువులే సృష్టికి మూల కారణం అన్నారు... పురుషుడు పరమాణువులతో సంయోగం చెందితే జీవోద్భవం జరుగుతుందట ప్రాణం స్పందిస్తుందట... ఈ వాదాన్నే 'సాంఖ్యం' అన్నారు... గాని యీ యిరువురు మహాత్ములూ పరమాణువులెందుకలా ప్రవర్తిస్తున్నాయో వాటి సంచలనానికి మూల కారణమేది అన్న విషయమే ఆలోచించలేదు... తరవాత తరాలలో కృష్ణుడీ విషయం కొంతవరకూ తర్కించేడు... అన్నిటికీ ఒక మూల పదార్థం వుంది. అది విచ్ఛిన్నం కాగా యీ పరమాణువులు ఒయ్యద్దేరేయన్నాడాయన. ఒక యంత్రం పని చెయ్యాలంటే మొదట దానికి చలనం కలిగించేవాడుండాలి కదా. అలాగే యీ పరమాణువులు దిశలో దోడే శక్తి ప్రేరేపించిన సంచలితమై వుండాలి ... ఆ శక్తేనండీ ఈశ్వరత్వం. అదేనండీ ఆస్తికత్వానికి మూల కారణం. జగతుకి మూలాధారం దీన్నే కృష్ణ సాంఖ్యం అన్నారు' అని స్వామి ఒక క్షణం ప్రవచనాన్ని ఆపేరు.



"ఏమిటీశక్తి! ఎక్కడవుంది!" అన్నారెవరో సభికులు.

'అనంత విశ్వం అందులోనే వుంది. అదే యీ విశ్వమంతా నిండి వ్యాపించి వుంది నీలో, నాలో, అందరిలో ప్రతిఫలించి వెలుగుతోంది ఏ కంటి ముందు గోచరించేదంతా అదే అదే సర్వం వాసుదేవమితి అన్నారు దాన్నే వాసుదేవు డన్నారు సమస్తం ఆ వాసుదేవుడే'

'అంటే దేవుడందరిలోనూ వున్నాడన్నమాట' అనుకున్నా రంతరూ

చుట్టూ మిరిమిట్లు గొల్పుతున్న విద్యుద్దీపాల కాంతిలా ఒక్కమారు కళుక్కుమని గుప్పుమందా తత్వం. వారి మనసులలో అలుముకున్న చిమ్మచీకటి ఆ వెలుగుని మింగేసింది. గొర్రెతోక జీతాలు, పెరిగిపోయే సంసారాలూ, ఘంటంబట్టి [illegible] అంటుకుపోతున్న భార్యలు, [illegible] మోసిన అప్పచెల్లెళ్ళు, [illegible] కూతుళ్ళు, పరీక్షలు తప్పే కొడుకులు, అతుకుల బొంతలు, చిరిగిన చొక్కాలు, విరిగిన కుర్చీలు క్షణకాలం కళ్ళముందు రంగుల రాట్నంలా గిర్రున తిరిగేయి. అసలు మన బతుకులెందుకిలా వున్నాయను కున్నారు. అదే అందరి కళ్ళలోనూ నిండుకుంది. గ్రహించేరు స్వామి.

మీ అనుమానం నాకు తెలుసు. వున్నాడండీ అందరిలోనూ వున్నాడు మనం [illegible] చూడగలగాలి. సృష్టిలో [illegible]

సమస్తాన్నీ వ్యాపించివున్న ఆ వాసుదేవుణ్ణి అన్నిటినీ ఏకంచేసి చూసే దృష్టితో చూడాలి, ఇదేనండి వాసుదేవతత్వం...

'యోమాంపశ్యతి సర్వత్ర, సర్వంచమయిపశ్యతి

తస్యాహం నప్రణశ్యామి, సచమేన ప్రణశ్యతి' అన్నాడు గీతాకారుడు"

"అంటే !?"

"అంటేనా... 'ఎవడు నన్ను అన్నిటా చూస్తాడో, అన్నీ అందరినీ సమస్తం నాలో చూస్తాడో వాడు నాకు కనబడకపోడు. వాడికి నేను కనబడకపోను' అని కృష్ణుడన్నాడు. ఈ దృష్టేనండి మనం అలవరుచుకోవలసినది... అందుచేత నాయనగారా... మనుషులేకాదు సమస్త జంతుజాలం ఆ వాసుదేవుని నిలయాలే. మీరెవరు నేనెవరు? అంతా ఆ వాసుదేవుడే... 'మనుష్యదేహం ఆశ్రయించి వున్న సర్వభూత మహేశ్వరుణ్ణి, నన్ను... నా పరతత్వాన్ని... నా హృదయాన్ని తెల్సుకోలేక, ఆ మనిషినే అవమానిస్తున్నారు మూఢులు' అన్నాడు కృష్ణభగవానుడు... మనిషేనండీ దేవుడూ, ఈశ్వరుడూను... ఈ చిన్న నిజం తెలుసుకుంటే మానావమానాలుండవు, రాగద్వేషాలుండవు. సమస్యలూ వుండవు, వరాల పత్తిడీవుండవు. చిత్తక్షోభవుండదు, యింత వుతమన మెందుకండీ?... ఇదేనాయీ భగవత్తత్వం... ఇదే ఆస్తికత్వం' అంటూ చిటికెడు పొడుంపట్టి చిరునవ్వుతో ప్రసంగం ముగించేరు స్వామి.

అందరికీ బోధపడినట్టే అనిపించింది. స్వామి వారి వాక్ప్రవాహంలో అనుమానాలు, సందేహాలు, సమస్యలూ అన్నీ కొట్టుకుపోయేయి. కల్మాషద్వయములు పథ జంలా తెరరేగేయి సుడిగాలిలా మైదానాన్ని ఆవరించి చుట్టుబెట్టి యీదురుగాలిలా నిశ్శబ్దంలో కలిసిపోయేయి.

కార్యాచరణ సమితి వారు మళ్ళీ కృతజ్ఞతావాక్యాలతో లాంఛన ప్రసంగాలు చెయ్యబోతున్నారు. సభికుల మధ్యనుండి ఒకడు లేచాడు. అందరినీ దాటుకుని వేదికని సమీపించి స్వామిముందు నిలబడ్డాడు. బక్కచిక్కిన వాడు, డొక్కవళ్ళవాడు. చొక్కాగుడ్డ నోచుకోనివాడు, చాలని అంగవస్త్రంతో రహస్యాంగాల్ని కప్పుకుంటున్నాడు చర్మంతో కుట్టిన రక్షిబొమ్మ ఇకిలించె అస్తిపంజరం. స్వామివారి మొహంలో మొహం పెట్టి చూస్తున్నాడు. స్వామి వారు కంగారుపడ్డారు. వారి కట్టుకున్న కాషాయవస్త్రం ఒళ్ళంతా కప్పుకున్నారు.

"స్వామీ" అని గలగల లాడింపా ఎముకలగూడు.

"ఏం?" అన్నట్టు తెల్లబోయి చూస్తున్నారు స్వామి.

"అన్నీ వామదేవుడేనా?" అని ఖండించేడు.

"ఏమిటీ కావరం?" అన్నట్టు చూస్తున్నారు స్వామి.

"మా కొంప తెప్పుదేవా చూపేరా?" అన్నాడా దిగదీసిన దిష్టిబొమ్మ.

విభ్రాంతపోయేరు స్వామి.

"మేముండేది పందుల్లో... కాదు కాదు గొందిల్లో... పందుల గుడిసెలు, పశువుల పాకలు... ఎలకల కలుగులు, మట్టి పుట్టలు, చెట్టు తొర్రలు... రాతిబొర్రలు. రెక్కలు రాని పిట్టల్లాగ, అపురూపురుగంటూ గురగురలాడే పిల్లిపూనల్లాగ, కుమ్ములాడుతునే కుక్కపిల్లల్లాగ రకరకాల ఆకారాలలో మనుషులనే జీవాలు మసులుతుంటాయి. అందులో ఊపిరి ఆడబడుతుంది... ప్రాణం తొలకిసలాడుతుంది. పలుగు రాళ్ళ పగుళ్ళలో పెరుకున్న నాచులాంటి వాళ్ళం. పుట్టకొక్కులం. కుక్కగొడుగులం. ఖురదపందులు, గజ్జికుక్కలు మాతోపాటే ఆహారం లేకుండా కలిసిమెలిసి తిరుగుతుంటాయి. మాదో కలోకం. మా భాష వేరు, మా ఘోషలు వేరు. మా కథలు వేరు మా బాధలు వేరు. తమ తత్వచింతనలో మాకో చోటేదైనా వుందా స్వామీ?— మేమెప్పుడైనా మీ కళ్ళముందు మెదిలేమా బాబూ?"

"ఒరే ఒరే పాషండుడా, అప్రాచ్యుడా— ఎవరిముందున్నావో, ఏం వాగుతున్నావో తెలుసా?!— కళ్ళు పేలిపోతాయిరా వాగుడాపరా. పోరా పోరా" అని కళ్ళెర్రజేసి గర్జించేడు వేదికమీద కార్కశ్యంతో.

పకాలుమని నవ్వేడా మనిషి.

"మేమూ మా పందులకొంపెల్లా ఉండగా వాసుదేవుడేనా బాబూ. దేవుడిలో మేమూ వున్నామా?" అన్నాడు కళ్ళు పెద్దవిజేస్తూ.

"ఏమిటీ ప్రశ్నలు!" అన్నట్టు చిత్తరపోతున్నారు స్వామి.

"వీడే దేవుడంత కళ్ళిపోయేడా! జగం పుచ్చిపోయేడా!"

అయ్యో అయ్యో అనుకుంటూ

---

● "రంగనాథం ఒట్టి వెధవోయ్!"

"మొన్ననేగా మంచివాడన్నావ్?"

"ఆం. అన్నానా? మళ్ళీ ఇవాళ పది రూపాయలప్పడిగితే లేదు పొమ్మన్నాడు."

చెవులుమూసుకుని నారాయణ నారాయణ అని విస్తుపోతున్నారు స్వామి.

"తమరు దయచేస్తే మా బతుకులు బాగుపడతాయి. తమరు కొంగు పడితే కానులు ఘల్లున రాల్తాయి. తల్చుకుంటే మా జీవితాలు చక్కబడతాయి. మా గుడిసెలు మారిపోతాయి. మా కొంపల్ని పావనం చెయ్యండిస్వామీ, కాళ్ళు కడిగి నీళ్ళు జల్లుకుంటాం" అంటూ స్వామి వారి పాదాలు తాకబోయేడు.

దూరం దూరం అంటూ కంపరమెత్తినట్టు పాదాలు ముడుచుకున్నారు స్వామి.

"ముట్టుకుంటే మైలబడిపోతారా బాబూ!" అన్నాడు.

"అహాఁహాఁ... అబ్బే... ఏంలేదూ. నీకేం కావాలి!— మీదపడతావేం!" అని తడబడుతూ పైమీద శాలువాతో ముక్కు మూసుకున్నారు స్వామి.

'దేవుడు కంపు కొడుతున్నాడా


## ఉదరాంతకి

చంటి పిల్లల సమస్త అనాసలు, లివర్ అండ్ ప్లీన్స్ వ్యాధులు నివారించి ఆరోగ్యవంతులుగా చేయును.

## అమృత సంజీవినీ మాత్రలు

గర్భిణీ స్త్రీలకు కలుగు సమస్త వ్యాధులు పోగొట్టి తల్లికి, గర్భస్థ శిశువునకు బలము కలిగించి సుఖప్రసవము సత్సంతానమును కలుగజేయును.

## శ్రీ భుజంగరాడ్వైద్యశాల

తాళ్ళరేవు, తూర్పు గోదావరి జిల్లా

ప్రొప్రయిటర్సు "భిషక్ శిరోమణి" పొన్నాడ పేరయ్య అండ్ సన్సు

బాబా ముక్కు మూసుకుంటున్నారు? దూరదూరంగా జరిగిపోతున్నారు! ఎందుకొచ్చేవా? బుక్కెడన్నం కోసం గుక్కెడు గంజికోసం. మా కేం, కావాలి బాబూ. అదే మా సమస్య" అన్నాడు.

"నీ బాధ సమాజదుఃఖం. అది నీ ఖర్మ. నేనేం చెయ్యను? ఎవరిఖర్మ వారనుభవించవలసిందే"

"ఎవరిఖర్మ వారనుభవించాలా! అయితే యింతమంది మనశ్శాంతి కోసం ఎందుకు తాపత్రయ పడుతున్నారు స్వామీ? వారి ఖర్మ వారనుభవిస్తున్నారు. తమ కెందుకింత ఆరాటం. మాకు మాత్రం శాంతి అక్కర్లేదా బాబూ? మా బాధలు మాత్రం తీర్చవలసినవి కావా?"

"దైవచింత, వేదాంత చర్చ మనసుకి ఊరట కలిగిస్తాయి. నేను చెయ్యగలిగిందదే. అంతే" అన్నారు స్వామి.

"మా కున్నది కుడితి గోలెం లాంటి కడుపు స్వామీ. మనసనేది వుందో లేదో మేం నెరగం. కడుపు నిండుగా వుంటే అన్నీ ఈ దుటు బడతాయి. ఒకరు చెప్పకుండానే అన్నీ తెలిసిపోతాయి."

"నీ దుఃఖం సమాజం తీర్చాలి"

"సమాజం అంటే?"

"మనుషులు"

"తమకి వాళ్ళతో సంబంధం లేదా బాబూ?" అన్నాడతడు వినయంగా.

ఇది తర్కమా అని స్వామికి కోపం వచ్చింది. పట్టలేక ఒక్కొక్క చేసేరు.

"తమరలా కోపగిస్తే మా లాంటి వాళ్ళేం గావాలి బాబూ. మనుషులకి పనికిరాని మతాలు, తత్వాలు ఎందుకు బాబూ? తత్వం, దేవుడు మనుషులకి సంబంధించినవి కావా. తత్వాలేనా? మనుషుల గతేం కావాలి?

"ఎవ్వరబండా వాడా ... మతం పుచ్చుకున్నాడా? అల్లరి చేస్తున్నాడు ఎవడ్రా" అని గోల ప్రారంభించేరు సభికులు

"దరిద్రులకి సాంత్వనేది బాబూ?"

"అందుకే అలా అఘోరిస్తున్నావు. యీడ్చి పారెయ్యండ్రా వెధవని" గొల్లుమని లేచిపోయేరు సభికులు.

స్వామివారు చేతులెత్తి ఆగమన్నట్టు సౌజ్ఞ చేసేరు. గాలివాన వెలిసినట్టు చల్లబడిపోయేరు కిక్కురు మనకుండా కూర్చున్నారు సభికులు.

"మమ్మల్నెవరు ఆదరిస్తారు బాబూ. చూసేరా ఎలా విరుచుకు బడుతున్నారో" అన్నాడా వ్యక్తి.

"ఎందరో వున్నారు" అన్నారు స్వామి.

"అలాగే అనుకున్నాను...ఆ మధ్య దర్గా కొంత దగ్గర. ఎవరో మక్కా నుండి వచ్చిన మౌల్వీలు అన్నదానం చేస్తున్నారంటే పొట్ట చేత బట్టుకుని పరుగెత్తేను."

'అలా చెప్పు. హారి తరకా తుఖా!' అన్నారు వేదికమీదెవరో.


'కేవా!' అని నవ్వేడా వ్యక్తి.

'ఏం. ఎందుకలా నవ్వుతావూ?' అన్నారు స్వామి.

'ఏం లేదూ— ఏం జరిగిందో తెలుసా బాబూ?'

'ఊం చెప్పు'

'కేయ్ కాఫిర్! బదాచోర్! చెప్పులు కొట్టేద్దామనే? నా బేవకూఫ్. జాకెజా... అంత కర్రతో బాదిచంపేయ్! జనాలు తిప్పుకుంటూ సమాజాకు వెళిపోయేరు.'




'అయ్యో పాపం' అని సానుభూతి చూపించేరు స్వామివారు.

'నిన్న కాక మొన్న... త్రిస్థన వందితులెవరో తత్వం ప్రవచిస్తున్నారంటే అక్కడికి వెళ్ళేను. పవిత్ర గ్రంథం విని, వచనామృతం తాగి తరిద్దామనుకున్నాను'

'ఏమైందీ? ఇలాగే వెళ్ళేవా?' అని ఆశ్చర్యం ప్రకటించేరు స్వామి.

'ఇలా రానివ్వరని నాకు తెలుసు. అందుకే ఎరుపు తెచ్చుకున్న చింకి కోటులో, తోలుపేంటులో మునిగి పోయేను' పెంటమీద దొరికిన పాతటోపీ నెత్తిమీద కూర్చుంది. పెద్దరాగం తెచ్చిపెట్టుకుని చేతులకి గుడ్డలు చుట్టుకున్నాను. చింకిజాతు లోంచి మొద్దుబారి రక్తం చిమ్ముతున్న బొటనవ్రేళ్ళు తొంగిచూస్తున్నాయి, అదేరూపం. ఆ వేషంలో వెళ్ళేను బోధామృతం తాగి తరిద్దామని'

'వెళ్తే?' అన్నారు ఆతృతగా స్వామి.

'గేటు మూసేసేరు'

'ఏం?'

'అదే నేనూ అడిగేను.

ఛీ ఛీ పో అవతలికి దరిద్రుడా, పవిత్రస్థలాలివి. వెళ్ళు వెళ్ళు. ఇక్కడికెందుకొచ్చేవ్?— అన్నారు.

పవిత్రమవుదామని— అన్నాను.

ఎవర్రా నువ్వు నలుగురిలోకి వస్తు

న్నాడే. కుష్ఠువెధవా - అని కొట్టి తోసేశాడు.

లాజరస్‌ని - అన్నాను.

లాజరస్సా. ఎవరునువ్వు! పేరే వినలేదే. నేం ఎరగం నువ్వెవరో.

పోయ్యుండా. గెటవుట్ - అన్నారు.

ఆ గుమ్మం ముందు లాజరస్‌ని - అని నొక్కి నొక్కి మరీ అన్నాను. లోపల క్రైస్తవ ప్రవక్త అప్పుడే కుష్ఠులాజరస్ కథ, పడుపుగత్తె మేరీ గాథ విడమరచి చెబుతున్నాడు. నన్ను పొమ్మని తలుపులు మూసేస్తున్న వారికి ఆ మాటలు వినబడలేదు. ఆ కథలు వారు విన్నట్టులేదు. నా పేరే వినలేదు. నన్ను గుర్తించనే లేదు. దగాపడిన పతితలన్నా, బాధల వాతలపడ్డ మనుషులన్నా, జీవితంలో కాటుతిని కుమిలిపోయే జీవులన్నా యీ పవిత్రులెవరికీ కావలసినవారు కాదనిపించింది. వెళ్ళిపోయేను. బురదలో, వూబిలో పొర్లాడే పురుగుల్లో కలిసిపోయేను. కుక్కలతో, పందలలో పందులతో. చేరిపోయేను. మనుషుల్లో మునిగిపోయేను. మళ్ళీ పవిత్రుణ్ణయి పోయేను. తమరు వేంచేసేరంటే చూసి తరిద్దామని వచ్చేను బాబూ.

---

● భర్త పుట్టినరోజు సందర్భాన అతనికి అతి ప్రియమైన వస్తువేదైనా బహుమతిగా ఇద్దామనుకొందొక ఇల్లాలు.

"మీకు అత్యంత ప్రియమైన వస్తువేదైనా ఒకటి చెప్పండి."

"నీలాకాశం."

"ఇంకా?"

"తల్లి సంద్రం"

"ఒంటిగ్గా అడిగిం కావిడ.

"ఇంకా ఏమైనా.."

"పచ్చని చేలూ, పల్లె ప్రజలూ .... ఆకాశంలో పట్టుకొట్టు రంగు తెలియని పిట్టలూ...."

"అబ్బబ్బబ్బ.." ఓపిక నశించిందా ఇల్లాలికి — "ఇంకేమీ లేవా? నేను మీ కివ్వగలిగే దేమైనా?"

ఒక్క క్షణం భర్త సాలోచనగా బుర్ర తడుముకుని అన్నాడు.

"ఎందుకు లేవూ? ఉన్నాయి. ఖారం కాస్త జాస్తివేసి పెట్టిన కొత్తావకాయా, అవా, వుల్లిపెట్టి వండిన అరటికాయా...."

దయచేయించండి" అని స్వామితో మనవిచేసుకున్నాడు.

"మరి ఇప్పుడీ వేషమెందుకు?" అన్నారు స్వామి కొంచెం వెటకారంగా.


"ఆ వేషాలలో రానివ్వరని" అన్నాడా వ్యక్తి నవ్వుతూ.

"పగటివేషగాడివన్నమాట!" అన్నారు స్వామి విజయగర్వంతో.

"అందరూ అలాగే అంటారు స్వామీ"

"అలా మీద పడతావేంరా దౌర్భాగ్యుడా. చస్తావురా దూరంగా పో" అని గాండ్రుమన్నారెవరో వేదికమీద ప్రముఖులు.

"ఎందుకలా విసుక్కుంటారు బాబూ. ఏలుకోడానికో చిన్న సామ్రాజ్యం అడిగేనా! ముక్తికాంత పొందుకోలేనా?. సినిమా స్టార్లతో సరసం చేస్తానన్నానా. మినిస్టర్ల ప్రాపకం కావాలన్నానా!. విస్కీ అడిగేనా! మస్కాకొట్టేనా!. సారాకొట్టు పెట్టుకుంటాను సబిన్స్పెక్టరు వుద్యోగం ఇప్పించమన్నానా!. ఏం కోరికలు కోరేనని బాబూ అంతలా కసురుకుంటున్నారూ! స్వామి పాదాలు తాకితే దరిద్రం తీరిపోతుందనుకున్నాను. దానికి నోచుకోలేదా బాబూ" అంటూ వేదికవేపు చూసి



వెకిలిగా నవ్వుతూ స్వామి మొహం లోకి చూసేరు.

వేదిక మీద చేరిన పురప్రముఖుల వేపు చూసేరు స్వామి. దాంతో ఇబ్బందిపడిపోయి భుజాలు తడుముకుంటూ ఒకరి మొహాలోకరు చూసుకున్నారు ప్రముఖులు. స్వామివారు లోలోపల నవ్వుకున్నారు.

"శాడీ వెధవ పూరుకుంటుంటే మితిమీరిపోతున్నాడు. కాగొచ్చి నట్టున్నాడు తన్నండి వెధవని" అని కోపం పట్టలేక లేచి రంగంలోకి దిగబోయేడొక కార్యకర్త.

స్వామి తీక్ష్ణంగా చూసేరు. భస్మమైపోతానేమోనని బిక్క చచ్చిపోయి బితుకు బితుకుమంటూ వెనక్కి జారుకున్నాడు. స్వామికేదో అనుమానం వచ్చింది.

"ఎవరు నాయనా నువ్వు?" అన్నారు ధోరణి మారుస్తూ.

"నేనా ... నేనా! మీ పాదాలు సోకని మట్టిగడ్డని. మామూలు మనిషిని" అన్నాడా వ్యక్తి వినయం వుట్టిపడుతూ.

'కనబడుతూనే వుంది. పలుకు స్పష్టంగా వుంది. ఏవేవో చెబుతున్నావు. గ్రంథ సాంగుడిలా వున్నావు. నీ పేరు?" అడిగేరు సౌమ్యంగా.

"పేరా...పేరా!?" అని తడబడుతున్నాడా వ్యక్తి

"ఏం. అలా సందేహిస్తున్నావు పేరు లేదా?"

"నిజం చెప్పాలంటే నాకు పేరు లేదు స్వామీ"

"పోనీలే. దానికేం. అంతరూ ఏమని పిలుస్తారూ?"

రే ... యూసఫ్ అంటారు కొందరు. ఒరే ఏసూ అని పిలుస్తారు కొందరు. వాసూ అని మరికొందరు పలకరిస్తారు. ఎవరి ఇష్టం వచ్చినట్టు..." అని నానుస్తున్నాడు.

"ముద్దు పేరుతో వారు పిలుచుకుంటారు. అంతేనా?" అని చమత్కారంగా పూరించేరు స్వామి చిరునవ్వు నవ్వుతూ.

ఔనన్నట్టు తలాడించేడు ఆ వ్యక్తి.

"గడుసుగా మాట్లాడుతున్నావే. నీదేనడో దొంగల" అంటూ మాటలు మింగేస్తూ పోపొమ్మన్నట్టు చేతులూపి మొహం తిప్పేసుకున్నారు స్వామి. కళ్ళు మరింత దగ్గరగా ముడుచుకుని ఇంకొంచెం దూరం జరిగిపోయేరు.

"ఆఁ ఆఁ. ఇదొక పేరుంది నాకు నీదెవడా? వాసుదేవుడు... ఎవరినో పొమ్మంటున్నారు స్వామీ. ఎవరి నుండెవరు దూరదూరంగా తొలగిపోతున్నారో బాబూ?" అంటూ చిలిపిగా నవ్వుతూ, కళ్ళు చికిలిస్తూ స్వామి మొహంలోకి రెట్టించి చూసేరు

"ఆఁ!" అంటూ దిగ్గున లేచేరు స్వామి. విద్యుద్ఘాతం తగిలినట్టు గజగజలాడి చేతులు జోడించుకుంటున్నారు.

"ఛండాలుడా...నాస్తిక వెధవా ఎంత పొగరూ!" అంటూ వేదిక మీద ప్రముఖులు అందరూ కలిసి వేటకుక్కల్లా వాడిమీద కలబడిపోయేరు.

"ఆపునపును బాబూ నేను నాస్తికుణ్ణే... దిక్కూ దివాణం లేని వాణ్ణి బికారి వెధవని. నాకెవరున్నారు నేను తప్ప? నాకెవరూ లేరు. నేను నాస్తికుణ్ణే మరి. అన్నీ వున్నాయి మీకు. అందరూ వున్నారు. మీరు ఆస్తికులు. మీలాంటి ఆస్తికుణ్ణి కాలేను. నేను నాస్తికుడిగానే వుండిపోతాను. నేను నాస్తికుణ్ణి, నాస్తికుణ్ణి" అంటూ పిడుగులు పడ్డట్టు వికటాట్టహాసం చేసుకుంటూ మెరుపులా తళుక్కుమని జనంలో కలిసిపోయేడు.

"ఏడీ. ఆతడేడీ" అంటూ వేదిక మీదనుంచి ఒక్క దూకు దూకేరు స్వామి.

[illegible] జారిపోయి నేలమీదపడి ముక్కలు ముక్కలైపోయేయి. కళ్ళు నీళ్ళతో నిండిపోయేయి. ఇంతకాలం ఆయన చూసిన లోకం మసగ మసగగా అలుక్కుపోయింది. అన్నీ అలుక్కుపోయాయి. కాషాయాంబరం భుజాలమీద నుండి దిగజారిపోయింది. రుద్రాక్షలు తెగి జారిపోయేయి. సన్యాసం నేలపాలైంది. స్తంభించిపోయేరు సభికులు. దూరదూరంగా తొలగిపోతున్నారు.

"ఏడీ. ఆ వాసుదేవుడేడీ?" అంటూ అందరి మొహాల్లోకి గుచ్చి గుచ్చి చూస్తున్నారు స్వామి.

స్వామివారు తగుల్తారని భయభక్తులతో అందరూ దూరదూరంగా జరిగిపోతున్నారు. స్వామి కంటికి యెవరూ దొరకడం లేదు.

"వాసుదేవా... మహానుభావా... వస్తున్నానయ్యా... కంటి ముందున్న కైవల్యాన్ని కానుకోలేక పోయేను. అపరాధం. అయ్యో అయ్యో" అంటూ జాలిజాలిగా యేడుస్తూ, వెర్రి చూపులు చూసుకుంటూ, మనుష్యులు వేసిన రహదార్లో పరుగుతీసేరు స్వామి. పయనించి పయనించి జన సముద్రంలో కలిసిపోయేరు.

స్వామివారు వెళిపోతున్నారు. ఎక్కడికో వెళిపోతున్నారు. ఎవరినో వెదుకుతున్నారు. అలా వెళ్తూనే వున్నారు, వెదుకుతూనే వున్నారు. ఎక్కడున్నారో, ఎలా వున్నారో! ఆ ఛద్మవేషి - నిగమగవేషి.

●□●